PCW News Broadcasting PVT Ltd
తెలుగు దినపత్రిక
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 185 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 02 జులై 2025

### ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం




### ఏడిఏకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఫెర్టిలైజర్ వ్యాపారస్తులు






# సిగాచీ పేలుడులో 51 మంది ఆహుతి..



☛మృతుల్లో ఆరుగురు తెలుగువారు ☛తెలుగు రాష్ట్రాల్లోనే ఇది అతిపెద్ద ప్రమాదం ☛బాంబుల్లా పేలిన రియాక్టర్లు.. కూలిన భవనాలు ☛అంతకంతకూ పెరుగుతున్న మృతుల సంఖ్య ☛ఒక్క పటాన్‌చెరు దవాఖానలోనే 37 మృతదేహాలు ☛మృతుల్లో ఆరుగురు తెలుగు రాష్ట్రాల వారు ☛ఇప్పటి వరకు 14 మృతదేహాల గుర్తింపు.. అప్పగింత ☛23 మృతదేహాలనుంచి డీఎన్‌ఏ శాంపిల్స్ సేకరణ ☛తమవారి కోసం కుటుంబసభ్యుల ఎదురుచూపులు ☛గల్లంతైన బిడ్డల జాడ చెప్పాలని చేతులెత్తి వేడుకోలు ☛గతంలో ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి ☛ప్రమాదస్థలిని పరిశీలించి....అధికారులతో సిఎం సమీక్ష ☛బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక ☛మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇప్పిస్తామని ప్రకటన

**సంగారెడ్డి,01(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం చోటు చేసుకున్న ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఇది అతిపెద్ద ప్రమాదం. ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 51కి పెరిగింది. శిథిలాలను

మిగతావి 2లో

### ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే

# ఈ స్థాయికి...

- కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి
- బిజెపిలో పాత, కొత్త భేదం లేదు
- స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం
- యువత ,మహిళలు పార్టీలోకి రావాలి
- కాంగ్రెస్ ఫేక్ యూనివర్సిటీని ఎదుర్కొంటాం
- బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు



**హైదరాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు

మిగతావి 2లో

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- నీళ్లు ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు
- నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



**నిజామాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమీషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె

మిగతావి 2లో

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**హైదరాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం/బనకచర్ల లింక్

మిగతావి 2లో



## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

- దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై

మిగతావి 2లో

### పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో

# ప్రైవేటుకు ప్రోత్సాహం

- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినేట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** పరిశోధనా భివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన- అభివృద్ధి- ఆవిష్క రణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక

మిగతావి 2లో

# బనకచర్లపై బిఆర్ఎస్‌ది అలుపెరగని పోరాటం

- ప్రభుత్వం మొద్దు నిద్ర వీడేలా చేసాం: హరీష్ రావు



**హైదరాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో కాంగ్రెస్‌ను మొద్దు నిద్ర లేపింది బిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తిరస్కరించే వరకు అలుపెరుగని పోరాటం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. గోదావరిలో 1000 టిఎంసిలు, కృష్ణాలో 500 టిఎంసిలు చాలు అని చెప్పిన రేవంత్‌కు.. మిగులు జలాల్లోనూ తెలంగాణకు వాటా ఉంటుందని జ్ఞానోదయం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. అవే పాత అబద్దాలు ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి.. అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఇప్పటికీ ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నిం చారు. చంద్రబాబు పట్ల రేవంత్‌రెడ్డి చూపుతున్న గురు భక్తికి ఇది నిదర్శనం కాదా..? అని నిలదీ శారు. జిడబ్ల్యూడిటి అవార్డు ప్రకారం, సిడబ్ల్యూసి అనుమతి పొందకుండా ఈఏసీ అనుమతి ఇవ్వదు అని తెలిపారు. ఎపి అనుమతుల కోసం సిడబ్ల్యూసికి వెళ్లే కంటే ముందే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలనే సోయి కూడా లేదు రేవంత్‌రెడ్డికి లేదని విమర్శించారు. కనీస అవగాహన లేని వ్యక్తులు నీటి పారుదల శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రస్తావనే

మిగతావి 2లో



## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

- గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడి

**హైదరాబాద్,01(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్ లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన

మిగతావి 2లో

## ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ పాతరోజులు



### తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా

# సమాయత్తం

☛సిఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ
☛లక్ష్యసాధనకు ముందుకు సాగాలని సూచన



**హైదరాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ 'మిషన్ కర్మయోగి' అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారీలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు,

మిగతావి 2లో

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. 594 మండలా ల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

## బనకచర్లపై బిఆర్ఎస్‌ది అలుపెరగని పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

రాని బనకచర్ల ప్రాజెక్టు, ఇప్పుడు ఎవరి అండ చూసుకొని ముందుకు వచ్చిందో తెలంగాణ ప్రజలకు తెలియదా..? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మౌనంగా ఉంటూ అందిస్తున్న సహకారం వల్లనే కదా బనకచర్ల వ్యవహారం ఇక్కడి దాకా వచ్చింది అని నిలదీశారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో అన్యాయం చేస్తూనే, లెక్కకు మించి అబద్దాలు ప్రచారం చేస్తూ.. బిఆర్ఎస్‌పై చేస్తున్న రేవంత్‌రెడ్డి క్షుద్ర రాజకీయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని, ఆయన తెలంగాణ వ్యతిరేక విధానాలను అసహ్యించుకుంటున్నదని పేర్కొన్నారు.

## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థీవదేహాన్ని ఉంచుతారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు.దాదాపు అర్థ శతాబ్దం పాటు ఆయన ఇంద్రజాలికుడిగా, సైకాలజీస్టుగా సమాజానికి సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సైకాలజీ, ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. అలాగే ఇదే యూనివర్సిటీ నుంచి యోగా, హిప్నోటిజనంలో పీహెచ్‌డీ చేశారు. భారత ఆహార సంస్థలో ఆయన ఉద్యోగిగా విధులు నిర్వహించారు. పలు పురస్కారాలను సైతం ఆయన అందుకున్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ పాతరోజులు

### - యూరియా కోసం రైతుల పడిగాపులు: కెటిఆర్

**హైదరాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):**ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ఆనాటి రోజులు తిరిగి తెచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు.యూరియా కోసం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలో రైతులు, మహిళలు బారులు తీరారని పేర్కొన్నారు. ఈ మేరకు యూరియా కోసం వందలాది మంది రైతులు ఇబ్బంది పడుతున్న వీడియోను కెటిఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.మ ఇళ్లు కూల్చొద్దని, హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని నిరుపేదలు నెత్తి నోరు మొత్తుకున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం చూపకపోవడం అత్యంత దుర్మార్గం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి కొడంగల్లో రెడ్డికుంటని పూడ్చి మహల్ కట్టవచ్చు, ఆయన అన్న తిరుపతి రెడ్డికి దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌లో ఇల్లు ఉండవచ్చు, రెవిన్యూ మంత్రి హిమాయత్ సాగర్‌లో ప్యాలసులు కట్టవచ్చు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చెరువు నడుమ గెస్ట్ హౌస్ కట్టవచ్చు, కేవీపీ లాంటి పెద్దలు చెరువు బఫర్‌లో గెస్ట్ హౌసులు కట్టుకోవచ్చు?పెద్ద బిల్డర్లు సిఎంకు లంచం ఇచ్చి మూసి నదిలోనే అపార్ట్‌మెంట్స్ కట్టుకోవచ్చు, కానీ సిఎం రేవంత్‌రెడ్డికి, హైడ్రాకు ఇవేవి కనబడవు అని మండిపడ్డారు. బుల్డోడర్‌రాజ్, కాంగ్రెస్ ఫెయిల్డ్ తెలంగాణ హ్యాష్ ట్యాగ్‌తో కెటిఆర్ ట్వీట్ చేశారు.



## సిగాచీ పేలుడులో 51 మంది ఆహుతి..

(మొదటి పేజీ తరువాయి)

తొలగిస్తున్న కొద్దీ కార్మికులు, సిబ్బంది మృతదేహాలు వెలికి వస్తూనే ఉన్నాయి. ప్రమాదంలో 36 మంది మరణించినట్టు మంగళవారం సాయంత్రం అధికారులు ప్రకటించారు. ఇప్పటి వరకు 14 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగతా వారిని గుర్తించాల్సి ఉన్నది. మరోవైపు, తమ వారు బతికున్నారో, లేదో తెలియక బాధిత కుటుంబ సభ్యులు నరకం అనుభవిస్తున్నారు. మృతుల్లో ఎక్కువమంది బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందినవారే. **అంతకంతకూ పెరిగిన సంఖ్య...** సిగాచి పరిశ్రమలో మృతి చెందిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగూ వచ్చింది. ఇప్పటి వరకు 51మంది మృతి చెందినట్టు తెలిసింది. ప్రభుత్వం నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నది. సోమవారం ప్రమాదం జరగడానికి ముందు మొదటి షిఫ్టుకు 143 మంది కార్మికులు హాజరయ్యారు. వీరిలో కార్మికులతోపాటు అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది కూడా ఉన్నారు. వారు విధుల్లో ఉండగా ఉదయం 9.18 గంటల ప్రాంతంలో కంపెనీలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. పేలుడుతో ప్రొడక్షన్ ప్రాంతం, ల్యాబ్స్ ఇతర భవనాలు కూలిపోయాయి. పేలుడు ధాటికి పక్కనే ఉన్న మూడంతస్తుల అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో తొలిరోజున 12 మంది మృతి చెందినట్టు అధికారులు ప్రకటించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు పెద్ద సంఖ్యలో మృతదేహాలను వెలికితీశాయి. ఇప్పటి వరకు 51 మంది చనిపోయినట్టు తెలుస్తున్నా, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నదని అక్కడి పరిస్థితులను బట్టి తెలుస్తున్నది. వేర్వేరు దవాఖానల్లో 34 మంది చికిత్స పొందుతున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం సిగాచి పరిశ్రమను సందర్శించి ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పటాన్‌చెరు దవాఖానలో క్షతగ్రాతులను, బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ సిగాచి పరిశ్రమను సందర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని జాన్‌వెస్లీ ఆరోపించారు. **మృతుల్లో ఆరుగురు తెలుగువారు..** ప్రమాదంలో మృతి చెందిన వారిలో 14 మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. వీరిలో ఆరుగురు తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. జీవీ నాగేశ్వర్‌రావు(మంచిర్యాల), నిఖిల్‌కుమార్(కడప), పోలిశెట్టి ప్రసన్న(తూర్పుగోదావరి), బోరిగుట్ట హేమచందర్ (వేటువంక,చిత్తూరు), శ్రీరమ్య(కడప), దాసరి సునీల్‌కుమార్ (ప్రకాశం) ఉన్నారు. వీరి మృతదేహాలు కుటుంబసభ్యులకు అప్పగించారు. అలాగే, నాగజిత్ తివారి(ఒడిశా), శశిభూషణ్ అలియాస్ అభిషేక్‌కుమార్(బీహార్), జగన్‌మోహన్(ఒడిశా), రాంసింగ్ రాజ్‌బార్(నగరా,ఉత్తర్‌ప్రదేశ్), రుక్సానా ఖాతూన్(బీహార్), నిఖిల్‌కుమార్‌రెడ్డి(కడప), మనోజ్‌రౌత్(యూపీ), డోలా గోవింద్ సాహు(ఒడిశా), రాజ్‌కుమార్(బీహార్) మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. **డీఎన్‌ఏ శాంపుల్స్ సేకరణ...** సిగాచి ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలు 70 నుంచి 90 శాతం కాలిపోవడంతో వాటి గుర్తింపు అధికారులకు సవాలుగా మారింది. దీంతో డీఎన్‌ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను గుర్తించాలని అధికారులు నిర్ణయించారు. మంగళవారం పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో ఉన్న 23 మృతదేహాల నుంచి హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ల్యాబరేటరీ సిబ్బంది డీఎన్‌ఏ శాంపిల్స్ సేకరించారు. బాధిత కుటుంబాల శాంపిల్స్‌ను సైతం తీసుకున్నారు. ఫలితాలు వచ్చేందుకు రెండు రోజులు పట్టే అవకాశం ఉన్నది. **జాడలేని కంపెనీ యాజమాన్యం...** సిగాచి పరిశ్రమలో అతిపెద్ద ప్రమాదం జరిగి పెద్ద సంఖ్యలో కార్మికులు మృతి చెందినా కంపెనీ ప్రతినిధులు ఎవరూ సంఘటన స్థలానికి రాలేదు. దీంతో కంపెనీ ప్రతినిధులు తీరుపై అటు అధికారులు ఇటు బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కంపెనీ ప్రతినిధుల గురించి ఆరా తీయగా ఎవరూ రాలేదని అధికారులు సమాచారం చెప్పారు. దీంతో కంపెనీ తీరుపై సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సిగాచి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై కార్మిక సంఘాలు, కార్మికులు తీవ్రంగా మండిపడుతున్నారు.

## ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి...

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టీ పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఒఎ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది. గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం-2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది

## తెలంగాణ రైజింగ్ - 2047 ' లక్ష్యం దిశగా సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యెందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్దేశనర చేస్తూన్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. శుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్‌ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఒ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం కురవి మండలం బలపాల గ్రామంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మెగా మేళా లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిది గా పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు గడప గడపకు ఆయిల్ పామ్ సాగు ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యం అని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుందని, 1350 ఎకరాలలో పామాయిల్



గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యం తో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందినారన్నారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు బజ్జూరి పిచ్చి రెడ్డి, బజ్జూరి ఉమా, యం. రమేష్, హనుమంత రావు, చంద్రారెడ్డి, , సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాస్, వ్యవసాయ అధికారి జి. నరసింహ రావు, ఉద్యాన అధికారి ఆర్. శాంతి ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి లయ, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది నాగరాజు, జి. చంద్ర ప్రకాష్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. శ్రీనివాస రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి మరియు బిందు సేద్య ప్రతినిది ఆగస్టిన్, కె. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడిఏకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఫెర్టిలైజర్ వ్యాపారస్తులు

### • పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడీఏకు ఘన సన్మానం





**పరకాల, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉద్యోగ బాధ్యత లో సుదీర్ఘ సేవలందించి, పదవి విరమణ చేస్తున్న ఏడిఏ వంగ రవీందర్ కు ఎరువులు పురుగు మందులు విత్తనాలు డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్స్ పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసింది. మంగళవారం పరకాల ఏ డి ఏ పరిధి ఎరువులు పురుగు మందులు విత్తనాలు డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధ్వర్యం లో పరకాల ఏ డి ఏ పదవి విరమణ కార్యక్రమంను పరకాల స్వర్ణ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గందె వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ జిల్లా ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు, వరంగల్ జెడిఏ అనురాధ వారు ముఖ్య అతిథిగా పాల్గొని పరకాల ఏడిఏ పదవి విరమణ పొందిన వంగ రవీందర్ ని పూలమాలలతో శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ.. 33 సంవత్సరాలుగా వ్యవసాయ అధికారిగా రైతులకు సేవలందించి పరకాల ఏడిఏ గా పదవి విరమణ పొందినారు. వీరి సేవలు మరువలేనివని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ కరీంనగర్ భూపాలపల్లి ములుగు జిల్లాల వ్యవసాయ అధికారులు పరకాల మండల పరిధిలోని పరకాల,ఆత్మకూరు, నడికూడ, దామెర, శాయంపేట మండలాల వ్యాపారస్తులు ఏడిఏ ని పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఏ డి ఏ రవీందర్ మాట్లాడుతూ.. 33 సంవత్సరాల తన సుదీర్ఘ వ్యవసాయ అధికారి ప్రయాణంలో పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తన డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ పదవి విరమణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు అన్ని మండలాల అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు, అశోక్,రమేష్, రవితేజ,మల్లికార్జున్ కి, కార్యక్రమానికి హాజరైన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు వ్యాపారస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# చేల్పూర్‌లో ఘనంగా వైద్యుల దినోత్సవం: వైద్య సేవలకు సన్మానం

**హుజురాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ మండలంలోని చేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వైద్య రంగానికి విశేష సేవలందించిన పలువురు వైద్యులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని చేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకలో ఆర్బీఎస్కే, డిప్యూటీ డీఎంహెచ్వో కార్యాలయం, చేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కలిసి డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ మధుకర్, పల్లె దావఖానా వైద్యాధికారులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. వక్తలు ప్రజలకు వైద్యులు అందిస్తున్న నిస్వార్ధ సేవలను కొనియాడారు.ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, ఆర్బీఎస్కే సిబ్బంది డాక్టర్ సరిత, డాక్టర్ రేఖ, డాక్టర్ ప్రశాంత్ తో పాటు పలువురు వైద్య సిబ్బంది, ఇతర ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్యుల అంకితభావం, నిరంతర కృషికి గుర్తింపుగా ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని నిర్వాహకులు పేర్కొన్నారు.



# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: పెద్దపల్లి ఎమ్మెల్యే

### • పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**సుల్తానాబాద్, జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల సంక్షేమం దిశగా ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గొల్లపల్లి, నరసయ్యపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే విజయరమణారావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో నిలిచిపోయిన సిసి రోడ్ల నిర్మాణం పనులను చేపట్టాలని మాజీ సర్పంచ్ బండారి రమేష్ పలుమార్లు తమ దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. సిసి రోడ్ల నిర్మాణాలకు ఎంతైనా వేచించి నిర్మాణం పనులను చేయించడం జరుగుతుందని అన్నారు. సిసి రోడ్ల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం నర్సాయిపల్లి, గ్రామాల్లోని పెద్దమ్మతల్లి ఆలయ ప్రహరి గోడ నిర్మాణానికి, సిసి రోడ్లులకు భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మంజూరు పత్రాలు అందజేసి, ముగ్గురు పోశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ. మహిళా సంఘ భవనానికి పది లక్షల వరకు, పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలోని పురాహరి గోడ నిర్మాణానికి ఐదు లక్షలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతట అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, తిరుమల్ రావు, తాసిల్దార్ బషీరుద్దీన్ , ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, నాయకులు బండారి రమేష్ ,సాయిరి మహేందర్, పన్నాల రాములు, దామోదర్ రావు, చిలుక సతీష్ ,కల్లెపల్లి జానీ, సత్యనారాయణ రావు,బల్మూరి వెంకటరమణారావు, గ్రామస్తులు తదితరులున్నారు.

# జర్నలిస్ట్ సాంబయ్య గౌడ్‌ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు



**కాజీపేట, జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):**కాజీపేట మనం దినపత్రిక విలేఖరి గౌని సాంబయ్య గౌడ్ ను టీడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి దామర వెంకటేష్, ఆంధ్రప్రభ కాజీపేట విలేకరి శ్యామ్ మంగళవారం ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల మహబూబాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సాంబయ్య గౌడ్ త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆశా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో వరుసగా మరణిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందించేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# బేడ బుడగ జంగాల సమస్యలపై మంత్రికి వినతి



**హుజురాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం అధ్యక్షుడు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్‌ను కలిశారు. బేడ బుడగ జంగాలకు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత, ప్రత్యేక కార్పొరేషన్, హైదరాబాద్‌లో సంఘం భవన నిర్మాణం వంటి సమస్యలను విన్నవించారు. అలాగే, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జారీలో జాప్యాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పత్తి బసవ శివ, ఉపాధ్యక్షులు పస్తం పరుశురాం పాల్గొన్నారు.

# జూలై 9న హుజురాబాద్‌లో కార్మిక సమ్మె: సీఐటీయూ పిలుపు



**హుజురాబాద్,జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హుజురాబాద్‌లో భారీ కార్మిక ర్యాలీ నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ప్రకటించారు.ఈ కోడ్‌లు కార్మికుల హక్కులను హరిస్తాయని, సంఘాల ఏర్పాటును కష్టతరం చేస్తాయని ఆయన అన్నారు. కనీస వేతనం రూ. 26,000, సమాన పనికి సమాన వేతనం, కనీస పెన్షన్ రూ. 9,000 వంటి డిమాండ్లను ఈ సమ్మె ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





## అన్ని గ్రామాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**చిట్యాల, జులై 1 (పీసీడబ్ల్యు న్యూస్):** చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జయప్రద సూపర్వైజర్ నిర్వహించిన సెక్టార్ సమావేశమునకు అంగన్వాడీ టీచర్స్ హాజరై మీటింగ్ యొక్క ఉద్దేశం ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి నాలుగు గంటల వరకు టీచరు. ఆయా సమయ పాలన పాటించాలని మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల నమోదు హాజరు శాతం పెంచుకోవాలని అన్నారు 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు కిషోరా బాలికల బరువు ఎత్తు చూసి పల్లి పట్టీలు ఇవ్వాలని వివరించి ఆషాడ మాసము అయినందున టీచర్లతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి టీచర్స్ అందరూ కలిసి భోజనము చేసి సంతోషంగా అంగన్వాడి కేంద్రాలన్నీ పిల్లలతో కలకలలాడాలని అన్ని గ్రామాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది టీచర్స్ పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాలన్నీ పిల్లలతో కళ కళలాడాలి



**చిట్యాల, జులై 1 (పీసీడబ్ల్యు న్యూస్):** చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జయప్రద సూపర్వైజర్ నిర్వహించిన సెక్టార్ సమావేశమునకు అంగన్వాడీ టీచర్స్ హాజరై మీటింగ్ యొక్క ఉద్దేశం ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి నాలుగు గంటల వరకు టీచరు. ఆయా సమయ పాలన పాటించాలని మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల నమోదు హాజరు శాతం పెంచుకోవాలని అన్నారు 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు కిషోరా బాలికల బరువు ఎత్తు చూసి పల్లి పట్టీలు ఇవ్వాలని వివరించి ఆషాడ మాసము అయినందున టీచర్లతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి టీచర్స్ అందరూ కలిసి భోజనము చేసి సంతోషంగా అంగన్వాడి కేంద్రాలన్నీ పిల్లలతో కలకలలాడాలని అన్ని గ్రామాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది టీచర్స్ పాల్గొన్నారు

## వావిలాల గ్రామంలో ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవానికి హాజరైన కాట

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గంలోని వావిలాల గ్రామంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. మన సంప్రదాయాలు, ఆచారాలు మన సమాజానికి ఐక్యతను,శాంతిని ప్రసాదిస్తాయి అని అన్నారు.



# ఈ రోజు పూడూరు నుండి వేములవాడ బస్సు రాకపోకలు ప్రారంభం





**గంగాధర, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్న కి హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ కోడిమ్యాల మండల కాంగ్రెస్ నాయకులు, పూడూరు గ్రామ ప్రజలు నాయకులు అందరు పాల్గొని బస్సు వద్ద ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి, బస్సు రాకపోకలు ఎంతోగానూ కృషి చేసిన మా అభిమాన నాయకులు చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసి వేములవాడ బస్సు రాకపోకలు ప్రారంభం చేశాము.బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ కడారి మల్లేశం మండల కాంగ్రెస్ అధ్యకులు చిలువేరు నారాయణ గౌడ్, మల్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, పూడూరు సింగిల్ విండో చైర్మన్ రవీందర్ రెడ్డి, అజయ్ రెడ్డి సీనియర్ నాయకులు పిడుగు ప్రభాకర్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, అబ్బిడీ లక్ష్మారెడ్డి, వెల్ముల రాం రెడ్డి, ఎగుర్ల మహేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశం కడారి తిరుపతి, మధు సంతోష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మేడారం, రామప్ప, లక్నవరం, మల్లూరు నరసింహ స్వామి ఆలయాలకు హుజురాబాద్ నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సు



**హుజురాబాద్,జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** భక్తుల సౌకర్యార్థం మేడారం, రామప్ప, లక్నవరం, మరియు మల్లూరు నరసింహ స్వామి ఆలయాలకు హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పించినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ నెల 6న ఈ ప్రత్యేక బస్సు నడుస్తుందని ఆయన ప్రకటించారు. హుజురాబాద్ డిపో నుండి ఉదయం 5:00 గంటలకు బయలుదేరి, అదే రోజు సాయంత్రం 6:00 గంటలకు తిరిగి హుజురాబాద్ చేరుకుంటుందని డిపో మేనేజర్ వివరించారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సూపర్ లగ్జరీ బస్సులో పెద్దలకు ఛార్జి రూ. 800/-గా, పిల్లలకు రూ. 500/-గా నిర్ణయించబడింది. అడ్వాన్స్ బుకింగ్ కోసం 9959225924, 9704833971, 9247159535, 9177324963 నంబర్లలో సంప్రదించవచ్చు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమి

- ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు విస్మరించుటపై బీఆర్ఎస్వీ కరీంనగర్ టౌన్ అధ్యక్షులు బొంకూరి మోహన్ ఫిర్యాదు..



**కరీంనగర్ టౌన్ జూలై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని బీఆర్ఎస్వీ కరీంనగర్ టౌన్ అధ్యక్షుడు బొంకూరి మోహన్ పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు లేఖను సమర్పించిన మోహన్, విద్యార్థులకు తాగునీరు, శౌచాలయాలు, ఫర్నిచర్, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయుల కొరత వంటి మౌలిక అంశాలు లేకపోవడం వల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను అతిక్రమిస్తూ అధిక ఫీజులు వసూలు చేయడం, గుర్తింపు లేకుండా పాఠశాలలు నడుపుట, పుస్తకాలు మరియు యూనిఫార్మ్‌ను స్కూల్‌లోనే అధిక ధరలకు విక్రయించడం వంటి విషయాలు వెల్లడించారని పేర్కొన్నారు. ఇది విద్యార్థులపై ఆర్థిక భారం పెడుతోందన్నారు. ఈ పరిస్థితులపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ సీనియర్ నాయకులు బొబ్బటి శ్రీకాంత్, సయ్యద్ సోహైల్, నాయిని అన్వేష్, మడిశెట్టి అజయ్, సదయ్య గౌడ్, కడపల వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# RG 2 జీఎంకు సమ్మె నోటీస్ ఇచ్చిన జేఏసీ...

- జూలై 9న జాతీయ సమ్మెను జయప్రదం చేయండి



**రామగుండం,జులై 1(పీసీడబ్ల్యూ న్యూస్):** జూలై 1వ తేదీ మంగళవారం రోజున, జూలై 9 దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకొని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో RG 2 జి ఎం వెంకటయ్యకి సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ కన్వీనర్ శనగల శ్రీనివాస్ మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా, సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని ఎనిమిది గంటల పని అమలు చేయాలని సమ్మె హక్కును కాపాడాలని, కార్మికులు జులై 9 వ తారీకు నాడు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ టి యు సి ఐ, పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్,ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ కన్వీనర్ శనగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి హ్యాండ్ బాల్ సీనియర్ మహిళల తెలంగాణ జట్టుకు మాధవి ఎంపిక



**మంచిర్యాల,జూన్1(పీసీడబ్ల్యూ న్యూస్):** మే నెల 28 నుండి 30 వరకు మంచిర్యాల జిల్లా మందమర్రి లో సీనియర్ మహిళ హ్యాండ్ బాల్ స్టేట్ లెవెల్ చాంపియన్షిప్ THA పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టు తరుపున పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి చెందిన పులి మాధవి ఏ.ఆర్ కానిస్టేబుల్ రామగుండం కమిషనరేట్ లో విధులు నిర్వర్తిస్తూ అత్యంత ప్రతిభ కనబర్చి తెలంగాణ జట్టు తరుపున గుజరాత్ రాష్ట్రంలోని (బుజ్) జూన్ 28 నుండి 3 జులై వరకు జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ సీనియర్ మహిళ హెచ్ ఎఫ్ఐ పోటీలకు ఎంపిక కావడం జరిగింది అని తెలంగాణ హ్యాండ్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్యామల పవన్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు బాసర వేణి లక్ష్మణ్ తెలిపారు ఇట్టి విజయం పట్ల డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్ గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, పేట సంఘం అధ్యక్షులు కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, ఎస్ జి ఎఫ్ ఐ అధ్యక్ష కార్యదర్శులు వేణు కుమార్,ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్ రమణ రావు ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్ కోచ్ మూల వెంకటేష్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# చదువు ద్వారానే సమాజంలో గౌరవం

- పేద విద్యార్థులకు 2 లక్షల విలువగల బ్యాగులు, పుస్తకాల వితరణ
- మానవత్వం చాటుకున్న బొడ్డు సత్యనారాయణ





**ఖమ్మం, జూలై 1 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** చదువు ద్వారానే సమాజంలో గౌరవం వస్తుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బొడ్డు సత్యనారాయణ అన్నారు. ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం దానవాయిగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడిలకు చెందిన 180 మంది విద్యార్థులకు మంగళవారం రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, టై, బెల్టులు, పలకలను అదే గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ పేద విద్యార్థులకు వితరణగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బొడ్డు సత్యనారా యణ మాట్లాడుతూ... జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ఉచితంగా 2 లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను అందజేసిన బొడ్డు సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు 'అమ్మ ఆదర్శ పాఠశాల' చైర్మన్, డివిజన్ కార్పొరేటర్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.





# ఐసోటీమ్ సేవలు అభినందనీయం..

- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్...

**కరీంనగర్ టౌన్ జూలై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని ఆపదలో ఉన్న రోగులకు మానవతా దృక్పథంతో రక్త దానం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ అయిన ఐసో టీం సేవలు అభినందనీయమని, రక్తదానం కోసం దాతలు ముందుకు రావాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం నగరంలోని కమాన్ చౌరస్తాలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసోటీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త నమూనా నిర్ధారణ క్యాంపుకు గులాం అహ్మద్ హుస్సేన్ హాజరయ్యారు. గడచిన 20 సంవత్సరాలుగా ప్రజల రక్త నమూనాలను నిర్ధారించి, రక్త పరీక్ష క్యాంపులు నిర్వహిస్తున్న ఐసో టీం వ్యవస్థాపకుడు ఘనుశ్యామ్ ఓజా తో పాటు అతడి టీం సభ్యుల అభినందించారు. గడచిన కొద్ది సంవత్సరాలలో ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించి వారి ప్రాణాలకు అండగా నిలుస్తున్న ఐసోటీమ్ సేవలు రాబోయే రోజుల్లో మరింత విస్తరించాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి రక్త నమూనా పరీక్షలు నిర్ధారణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసోటీమ్ సభ్యులు ముబశ్శిర్, రేవంత్, యూసుఫ్, ఇంతియాజ్, యునూస్, పలువురు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# రేవంత్ సర్కార్ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన అధిష్టానం..

● పిసిసి సమన్వయ కర్త మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్ ● కుల గణన విషయంలో హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ - ఆడమ్ రాజ్, పిసిసి సమన్వయకర్త ● దళితుడిని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా, బీసీని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది: కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ● రాష్ట్ర అధ్యక్ష పదవిలో బీసీలను లెక్క చేయని బీజేపీ - వెలిచాల ● బీసీల గురించి మాట్లాడే హక్కు నరేంద్ర మోడీకి లేదు ● ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికే టికెట్లు..- ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ● ఎన్నికల్లో ఘనవిజయం సాధించడానికి మా కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు - సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి






**కరీంనగర్ టౌన్, జూలై 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సమన్వయకర్తలుగా టిపిసిసి నూతనంగా నియమించిన పిసిసి ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, ఆడం రాజ్ దేకపతి కరీంనగర్ కు మొదటిసారి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పిసిసి సమన్వయకర్తలు పాల్గొనడం జరిగింది.మొదట కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. జూలై 4వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం పేరుతో ఈ సభ జరుగుతుందని ఇట్టి బహిరంగ సభను జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు తప్పక హాజరుకావాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేకనే బిఆర్ఎస్ పార్టీ విమర్శలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతీ నిరుపేదకు , పార్టీలకు అతీతంగా ఇండ్లు ఇస్తుందని తెలిపారు.నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ నగరంతో పాటు జిల్లాలోని ప్రతి గ్రామం నుండి జులై 4న ఎల్ బి స్టేడియంలో జరుగనున్న సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నాం,బీజేపీ, బిఆర్ఎస్ శవాలపై ప్యాలాలు ఎరుకుంటున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వారి పరిపాలనలో 9 ఏళ్ల కాలంలో అభివృద్ధి పేరుతో అవినీతి సొమ్మును కలిసి దోచుకుని, ఇప్పుడు విమర్శించుకున్నట్లుగా నటిస్తున్నారువారి విమర్శలను, ఆరోపణలను తిప్పి కొడతాము, వారు ఎన్ని కుట్రలు చేసినా అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలువబోతుంది. కుటిర రాజకీయలకు తెరలేపిన బీజేపీ పార్టీ కి ప్రజలు బుద్ధి చెబుతారు.రాబోయే రోజుల్లో జరిగే అన్ని ఎన్నికల్లో ఘన విజయం సాధించడానికి మా కార్యకర్తలు సమాయత్తం అయ్యి ఉన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ.. జులై 4న ఎల్ బీ స్టేడియంలో నిర్వహించనున్న సభకు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లి ఖార్జున ఖర్గే విచ్చేయనున్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ పార్టీ చేయని సాహసం చేసి ఒక దళితుడిని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా నియమించడం జరిగింది.కానీ నిన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో బీసీలకు అవకాశం లేకుండా చేశారు, బీసీల పట్ల బిజెపి కి ఉన్న చిన్న చూపుకు ఇదే నిదర్శనం. బీసీల గురించి మాట్లాడే హక్కు నరేంద్ర మోదీకి గానీ ఆ పార్టీ నేతలకు గానీ లేదు.మా పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఒక బీసీ అయిన మహేష్ కుమార్ గౌడ్ ని నియమించడం జరిగింది.దేశంలోనే మొట్టమొదటిసారిగా కులగణన చేపడతామని అన్ని వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నినాదానికి కట్టుబడి హామీ నిలబెట్టుకుంది.కాంగ్రెస్ పార్టీ తప్ప ఈ దేశంలో మరే పార్టీలు బీసీలకు న్యాయం చేయవు.పిసిసి ప్రధాన కార్యదర్శి, సమన్వయ కర్త ఫక్రుద్దీన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వీరందరూ చేస్తున్న సంక్షేమ పాలన పట్ల కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సంతృప్తి చెంది తెలంగాణ వస్తామని తెలుపడం జరిగింది. ఇందులో భాగంగానే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జూలై 4న హైదరాబాద్ కు విచ్చేయనున్నారు.ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికి టికెట్లు కేటాయిస్తాము ఆ విధంగా కసరత్తు జరుగుతుంది.ఈ సమావేశానికి కార్యకర్తలందరూ తప్పక హాజరు కావాలి, దరఖాస్తుల విధానం ద్వారా ప్రతి గ్రామం నుండి 700 మంది అధ్యక్ష స్థానాలకు దరఖాస్తు చేసినారు, వీరందరూ సమావేశానికి హాజరు కావాలని కోరుతున్నాము.గతంలో వై ఎస్ ఆర్ హయంలో ఎన్నో కాలేజీలకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం జరిగింది, అప్పుడు ఉన్నత విద్య అభ్యసించిన వారు నేడు ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో కొనసాగుతున్నారు కానీ గత బి.ఆర్.ఎస్ పాలనలో విద్య రంగాన్ని నిర్వీర్యం చేయడం వల్ల నేడు కాలేజీల సంఖ్య తగ్గింది.ఈ ప్రభుత్వంలో రాబోయే కాలంలో మైనారిటీలకు ఎమ్మెల్సీ లేక ఆ స్థాయి పదవులు ఇవ్వడం జరుగుతుంది, ఆ విషయంలో పార్టీ అంతర్గతంగా పని చేస్తుంది. మేము ఇచ్చిన మాట మేరకు అమలు చేస్తున్న హామీలు పట్ల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి మద్దతు ఆదరణ వస్తుంది. అందుచేత రేపు నిర్వహించే బహిరంగ సభ ఎంత ఎత్తున విజయవంతం అవుతుందని సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాము అని అన్నారు.ఈ సన్నాక సమావేశంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మడుపు మోహన్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, వేద్యుల అంజన్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, భూమా గౌడ్, చాడ గొండ బుచ్చిరెడ్డి, సరిల్లా ప్రసాద్, హర్ష మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సిరాజ్ హుస్సేన్, వెన్న రాజా మల్లయ్య, బొబ్బిలి విక్టర్, బోనాల శ్రీనివాస్, అజీమ్ మహమ్మద్, సయ్యద్ జమాలుద్దీన్, రాచకొండ ప్రభాకర్, నేతి కుంట యాదయ్య, పహాద్ అహమ్మద్ అలీ, మూల రవీందర్ రెడ్డి, దిండిగాల మధు, మూల కృష్ణారెడ్డి, కామ్రెడ్డి రాంరెడ్డి, పంజాల స్వామి గౌడ్, మునిగంటి అనిల్, కంకణాల అనిల్ కుమార్, గుప్తా బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీరాములు, షబానా మహమ్మద్, వగల విద్యాసాగర్, ముక్క భాస్కర్, నాగుల సతీష్, నేహాల్, కుంభాల రాజకుమార్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కుర్ర పోచయ్య, దండి రవీందర్, హసీనా, ముల్కల కవిత, గడ్డం శ్రీనివాస్, పరదాల లింగమూర్తి, శ్రీరాములు రమేష్, రూపురెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తోట అంజయ్య, బాల భద్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

## జులై 4న హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే సభకు జిల్లా నలుమూలల నుండి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నాయకులంతా తరలివచ్చి సభను విజయవంతం చేయండి

● టిపిసిసి ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, ఆడిం రాజు



**కరీంనగర్ టౌన్, జూలై 1(పిసి డబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా జులై 4న హైదరాబాదులోని ఎల్,బి. స్టేడియంలో గ్రామ,మండల, అనుబంధ సంఘాలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులతో జరిగే సభను విజయవంతం చేయడానికి ఈరోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గార్ల అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశానికి పిసిసి ప్రధాన కార్యదర్శిలు మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, ఆడెం రాజు ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జులై 4న హైదరాబాద్ లోని ఎల్.బి స్టేడియంలో జరిగే సభకు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖర్జునా కర్గే తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు సహచర మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరయ్యే సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని నాలుగవ తేదీన మూడు గంటలకే పెద్ద సంఖ్యలో సభ స్థలికి చేరుకొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని అన్నారు.ఈ సన్నాక సమావేశంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మడుపు మోహన్ కొరివి అరుణ్ కుమార్ శ్రావణ్ నాయక్ వేద్యుల అంజన్ కుమార్ గడ్డం విలాస్ రెడ్డి భూమా గౌడ్ చాడ గొండ బుచ్చిరెడ్డి సరిల్లా ప్రసాద్ హర్ష మల్లేశం గుండాటి శ్రీనివాస్ రెడ్డి సిరాజ్ హుస్సేన్ వెన్న రాజా మల్లయ్య బొబ్బిలి విక్టర్ బోనాల శ్రీనివాస్ అజీమ్ మహమ్మద్ సయ్యద్ జమాలుద్దీన్ రాచకొండ ప్రభాకర్ నేతి కుంట యాదయ్య పహాద్ అహమ్మద్ అలీ మూల రవీందర్ రెడ్డి దిండిగాల మధు మూల కృష్ణారెడ్డి కామ్రెడ్డి రాంరెడ్డి పంజాల స్వామి గౌడ్ మునిగంటి అనిల్ కంకణాల అనిల్ కుమార్ గుప్తా బొమ్మ ఈశ్వర్ గౌడ్ గడ్డం శ్రీరాములు షబానా మహమ్మద్ వగల విద్యాసాగర్ ముక్క భాస్కర్ నాగుల సతీష్ నేహాలు కుంభాల రాజకుమార్ మామిడి సత్యనారాయణ రెడ్డి కుర్ర పోచయ్య దండి రవీందర్ హసీనా ముల్కల కవిత గడ్డం శ్రీనివాస్ పరదాల లింగమూర్తి శ్రీరాములు రమేష్ రూపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి తోట అంజయ్య బాల భద్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---





## సిగాచి కెమికల్ ఫ్యాక్టరీ పేలుడులో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

### - పఠాన్ చెరులోని ధ్రువ హాస్పిటల్ చికిత్స పొందుతున్న బాధితులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలం పాశమైలారం గ్రామ పరిధిలోని సిగాచి పరిశ్రమలో ఇటీవల జరిగిన పేలుడు ఘటన జరగడం దురదృష్టకరం.పరిశ్రమల్లో భద్రతా చర్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగింది. పరిశ్రమల్లో భద్రతపై ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.మృతుల కుటుంబాలకు కోటి రూ.ల పరిహారం ఇవ్వాలి. బాధితులకు చికిత్స అందిస్తున్న ఆస్పత్రులకు ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలి.ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగిన సమయంలో ఎంతమంది కార్మికులు పని చేస్తున్నారో కూడా చెప్పడం లేదు.ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికుల్లో మైనర్లు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం నిజానిజాలు బయట పెట్టాలి అని ఆమె డిమాండ్ చేశారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ శాలివాహన సంఘం అధ్యక్షుడిగా ఎలగందుల శ్రీనివాస్

**యాదాద్రి జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ శాలివాహన సంగం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.అధ్యక్షులుగా ఎలగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎలగందుల నగేష్, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా ఎలగందుల స్వామి, చిన్న,సలహా కార్యదర్శిగా ఎలగందుల సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

---

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యులకు ఘన సన్మానం



**సుల్తానాబాద్, జులై1(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు క్లబ్ ప్రతినిధులు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ భారతరత్న, ప్రఖ్యాత డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జూలై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు వైద్యులు చికిత్స చేసి పునర్జన్మని ఇస్తారని, రోగాలను నియంత్రించడమే కాకుండా సకాలంలో వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స చేస్తారని, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించి, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పిస్తారని, రోగులకు శారీరకంగా, మానసికంగా స్వాంతన కలిగించి చక్కని ఆరోగ్యకరమైన సమాజాన్ని దేశానికి అందించడంలో వైద్యుల అసమాన, అద్వితీయమైన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ వారి సేవల్ని గుర్తించి సన్మానించినందుకు లయన్స్ క్లబ్బును అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జాతీయ చార్టెడ్ అకౌంటెంట్ డే ను పురస్కరించుకొని ఇద్దరు చార్టెడ్ అకౌంటెంట్లు కోమాకుల ఆదిత్య, కొక్కుల శ్రీనివాస్ లను అలాగే జాతీయ తపాలా కార్మికుల దినోత్సవం సందర్భంగా తపాలా కార్మికుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్ లకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం లయన్స్ 320జి జిల్లా దశాబ్ది ఉత్సవ వేడుకలను కేకు కట్ చేసి క్లబ్ సభ్యులందరూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు గజభీంకర్ జగన్, దీకొండ భూమేష్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, రాయల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా భూములను అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- విసి కె పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్**



**చిట్యాల, జులై 1 (పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం కేంద్రంలో వీసీకే విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ జిల్లా అధ్యక్షులు సిరివెళ్లి రమేష్. చిట్యాల ఎమ్మార్వో గారిని మర్యాదపూర్వకంగా కలిసి చల్లగరిగ గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూములను కాపాడాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వం అణగారిన వర్గాల ప్రజల పేదలకు ఇచ్చిన భూములను చల్లగరిగ గ్రామానికి సంబంధించిన కొంతమంది దళారులు ఆ భూములపై ఎలాంటి హక్కు లేకుంన్నా వారు ఇష్టానుసారంగా ప్రభుత్వ ఆస్తులను సాగు చేసుకుంటూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని తక్షణమే విచారణ జరిపి పేద ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు

## నారాయణ పాఠశాలల దోపిడికి చెక్ పెట్టాలి...!



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ గ్రూప్ పాఠశాలలు విద్యార్థులపై మితి మీరిన ఫీజుల భారాన్ని మోపుతున్నాయి. ఇది ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. ఈ దోపిడిని తక్షణమే అరికట్టి, నిబంధనలు పాటించని నారాయణ పాఠశాలలను సీజ్ చేయాలని AISF రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేస్తోంది.ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్ గారికి AISF ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న AISFకు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**యాదాద్రి జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంగళవారం రోజున జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలేరు పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్న రాథోడ్ తో పాటు ఇతర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ వైద్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరి ప్రాణాలను కాపాడడానికి, ప్రజల ఆరోగ్యాలని ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతోగానో శ్రమించేది వైద్యులే అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రామకోటేశ్వరరావు, స్వప్న, సంతోష్, ఆరోగ్య మిత్ర కాటమయ్య గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ గౌడ్, సిబ్బంది గణేష్, ఊర్మిల, ప్రమీల, లక్ష్మారెడ్డి, జయమ్మ, అనిత, శ్రావణ్ , మైల నాగరాజు, కొలనుపాక మాజీ వార్డ్ మెంబర్ పుప్పాల మహేష్, పాల్గొన్నారు.

## మొక్కను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**నెక్కొండ జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ వారికి పద్మశ్రీ అవార్డు గ్రహీత వచ్చిన శుభ సందర్భంలో హైదరాబాద్ వారి ఇంటి నివాసం ఆవరణంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, వరంగల్ జిల్లా అధ్యక్షులు బాబు, రాజు, యాదవ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అంటూ జామ పండ్ల మొక్కను నాటించి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

**● మృతులకు రూ. కోటి నష్ట పరిహారం ● కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఇప్పిస్తాం సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు ● ఘటనా స్థలం సిగాచీ పరిశ్రమను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ● ధ్రువ ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ ● చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సీఎం మంత్రులు, నీలం మధు ముదిరాజ్**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిగాచీ పరిశ్రమలో బాధితులైన ప్రతి కుటుంబానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజా నరసింహ, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు లతో కలసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని కంపెనీ యాజమాన్యం ద్వారా అందించడంతో పాటు క్షతగాత్రులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ఇందిరమ్మ పాలనను తలపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ కష్టాలలో తోడు నిలుస్తూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసి చైర్మన్, డీసీసీ అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, చైర్మన్ ఎంఎ ఫహీం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మెదక్ ఇంచార్జ్ ముజాహిద్, వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర,జిల్లా ఉన్నతాధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాదారంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేతల సమీక్ష సమావేశం

**● జూలై 4న ఎల్బీ స్టేడియంలో జరగబోయే సభను విజయవంతం చేయాలి**

**● పటాన్ చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్న నేపథ్యంలో,సభను విజయవంతం చేయడం లక్ష్యంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మంగళవారం నియోజకవర్గ ముఖ్య నాయకులతో మాదారం గ్రామంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే సమక్షంలో జరిగే సభ రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలవబోతుందని,పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## 4న గ్రామస్థాయి నేతలతో జరగుబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలి

**● మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**



**వరంగల్, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 4న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పిలుపునిచ్చారు.ఈరోజు వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీ లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ గ్రామస్థాయి మరియు డివిజన్ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే. ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని నాయకులకు మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గానికి ఇన్చార్జిలుగా నియమితులైన టి.పి.సి.సి. ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ , టిపిసిసి ప్రధాన కార్యదర్శులు దుద్దిళ్ల శ్రీనుబాబు , పల్లె శ్రీనివాస్ గౌడ్ ,మోత్కూరి ధర్మారావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు , కాంటెస్టెడ్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కొండ అభిమానులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కొండా సురేఖని అన్హారాలిగా ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు..



**వరంగల్, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ ని అన్హారాలిగా ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేసిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపుని నరేందర్ హైదరాబాదులోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల ఉప ప్రధాన అధికారి శ్రీ హరి సింగ్ కు కొద్ది రోజుల క్రితం కొండ మురళి చేసిన వాక్యాలు గత ఎన్నికల్లో 70 కోట్లు ఖర్చు చేశాను అని చెప్పడం పూర్తిగా రాజ్యాంగాన్ని అవమానపరచడం మరియు కొండా సురేఖ ఎమ్మెల్యే పదవిలో కొనసాగడం పూర్తిగా అనైతికం కావున ఇట్టి విషయంపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి హరి సింగ్ కి ఫిర్యాదు చేసిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ లి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి. బి ఆర్ ఎస్ పార్టీ లీగల్ కన్వీనర్ భరత్ కుమార్. విద్యార్థి నాయకులు మరియు మాజీ తెలంగాణ రాష్ట్ర టెక్నికల్. కమ్యూనికేషన్ చైర్మన్ రాకేష్. అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కొండా మురళి ఎన్నికల కోసం 70 కోట్లు ఖర్చు చేశానని చెప్పడం అనేది చాలా తీవ్రమైన అంశం. ఇది దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించే విధంగా ఉంది. ఒక అభ్యర్థి వ్యక్తిగతంగా కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధమే కాకుండా, ఎన్నికల లోపాలను ఎత్తిచూపే అంశం కూడా.ఇది ఓటర్లను ప్రలోభపెట్టడం, డబ్బుతో ఓట్లు కొనడం వంటి అంశాలకే సంకేతంగా కనిపిస్తోంది. ఈ వ్యాఖ్య ద్వారా ప్రజలకు అసలైన సేవ చేయాలనే లక్ష్యం కాదని, పదవి కోసం డబ్బును పెట్టుబడిగా చూస్తున్న మెంటాలిటీ స్పష్టమవుతోంది.ఈ తరహా వ్యాఖ్యలు ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి, న్యాయ ప్రక్రియ ద్వారా విచారణ జరిపించాలి. ప్రజాస్వామ్యంలో ఈ రకమైన డబ్బు రాజకీయాలను ఖండించాలి." మరియు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని తెలియజేయడం జరిగినది

## సీఎం రేవంత్ రెడ్డితో కలిసి సిగాచి పరిశ్రమను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**● భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి**

**● ఇస్నాపూర్లో ప్రభుత్వ ట్రామా కేర్ ఏర్పాటు చేయండి**

**● అసంఘటితరంగ కార్మికులకు ప్రమాద బీమా కల్పించండి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 01 (పిసిడబ్ల్యూ న్యూస్):**సిగాచి పరిశ్రమ దుర్ఘటనను ఒక గుణపాఠంగా తీసుకుని రాబోయే రోజుల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని.. పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటితరంగ కార్మికులకు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.మంగళవారం సిగాచి పరిశ్రమను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ, పొంగులేటి సుధాకర్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు లతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ సందర్శించారు. దుర్ఘటన జరిగిన పరిశ్రమలోని వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పాశమైలారంలో వేలాది బల్క్ డ్రగ్స్, ఫార్మా, కెమికల్ పరిశ్రమలు తమ ఉత్పత్తులను కొనసాగిస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా పలు పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించకుండా.. శిక్షణ లేని దినసరి కార్మికులతో రియాక్టర్లు, బాయిలర్లు నడిపిస్తున్నా రని.. దీని మూలంగా భారీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. యాజమాన్యాల కక్కుర్తి మూలంగా కార్మికులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పని చేయాల్సిన దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. ఈ అంశంలో ప్రభుత్వం. ప్రత్యేక కమిటీని మించి పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టి. భవిష్యత్తులో ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పటాన్చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిద్ధం అవుతున్నప్పటికీని.. ఇస్నాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ట్రామా కేర్ ద్వారా ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే సత్వర వైద్యం అందించగలుగుతామని తెలిపారు.అదే విధంగా దేశంలోని వివిధ రాష్ట్రాల కు చెందిన నిరుపేద ప్రజలు పొట్టకూటి కోసం స్థానిక పరిశ్రమలలో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారని.. వారికోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు 50 లక్షల రూ.ల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందించేలా యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# టి20 పవర్ ప్లేలో సరికొత్త రూల్స్



## బౌలర్లకు అనుకూలంగా కొత్త నిబంధనలు

ప్రస్తుతం క్రికెట్‌లో టి20 ఫార్మాట్ హవా నడుస్తుంది. ఐపీఎల్ రాకతో టి20లకు మరింత క్రేజ్ పెరిగిపోయింది. ఫ్యాన్స్ కూడా టి20లను చూసేందుకు ఎక్కువగా ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఫ్యూచర్‌లో టెస్టు ఫార్మాట్, టి20లకు మాత్రమే ఆదరణ ఉండే అవకాశం ఉంది. వన్డేలు కనుమరుగవ్వడం ఖాయం.ఇక టి20ల్లో జూలై నుంచి కొత్త రూల్స్ రానున్నాయి. ఇందుకు సంబంధించి ఐసీసీ కీలక ప్రకటన చేసింది. టి20ల్లో జూలై నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఇందులో పవర్ ప్లేకు సంబంధించిన రూల్స్ అందరినీ ఆశ్చర్యపరిచే అవకాశం ఉంది. బౌలర్లకు అనుకూలంగా ఐసీసీ రూల్స్ ఉన్నాయి.టి20 ఫార్మాట్‌లో పవర్ ప్లే 6 ఓవర్ల పాటు ఉంటుంది. అంటే మొదటి ఆరు ఓవర్లలో 30 గజాల సర్కిల్‌లోనే 9 మంది ప్లేయర్లు ఉండాల్సి ఉంటుంది. ఆ సర్కిల్ బయట కేవలం ఇద్దరు మాత్రమే ఉంటారు. పవర్ ప్లే ముగిసిన తర్వాత 30 గజాల సర్కిల్ బయట 5గురు ప్లేయర్లు ఉంటారు.ఇక వర్షంతో మ్యాచ్ కుదించినపుడు పవర్ ప్లేలో మార్పులు ఉంటాయి. అయితే ఇంతకుముందు ఓవర్ల ప్రకారం కుదించిన పవర్ ప్లే ఉండేది. అయితే ఇకపై అది బంతుల లెక్కన ఉండనుంది. ఉదాహరణకు వర్షం కారణంగా మ్యాచ్ ఇన్నింగ్స్‌కు ఐదు ఓవర్ల పాటు కుదించాల్సి వస్తే.. అప్పుడు పవర్ ప్లే 1.3 ఓవర్లు ఉంటుంది. అంటే 9 బంతులుగతంలోనూ ఇది ఉండేది. అయితే 1.3 ఓవర్లను 2 ఓవర్లకు మార్చేవారు. అయితే ఈసారి కచ్చితత్వం ఉండాలనే ఉద్దేశంతో బంతుల లెక్కన పవర్ ప్లే ఉండనుంది. 5 ఓవర్లకు 1.3 బంతులు పవర్ ప్లే ఉంటుంది. 6 ఓవర్ల ఇన్నింగ్స్‌కు 1.5 ఓవర్లు.. అంటే 11 బంతులు పవర్ ప్లే ఉంటుంది. 7 ఓవర్లకు 2.1 ఓవర్లు.. 8 ఓవర్లకు 2.2 ఓవర్లు.. 9 ఓవర్లకు 2.4 ఓవర్లు.. 10 ఓవర్లకు 3 ఓవర్లు.. 11 ఓవర్లకు 3.2 ఓవర్లు.. 12 ఓవర్లకు 3.4 ఓవర్లు.. 13 ఓవర్లకు 3.5 ఓవర్లు.. 14 ఓవర్లకు 4.1 ఓవర్లు.. 15 ఓవర్లకు 4.3 ఓవర్లు.. 16 ఓవర్లకు 4.5 ఓవర్లు.. 17 ఓవర్లకు 5.1 ఓవర్లు.. 18 ఓవర్లకు 5.2 ఓవర్లు.. 19 ఓవర్లకు 5.4 ఓవర్ల చొప్పున పవర్ ప్లే ఉండనుంది.ఇక వైడ్స్ విషయంలోనూ రూల్స్ మారనున్నాయి. వన్డే, టి20ల్లో బంతి లెగ్ సైడ్ వెళితే చాలు వైడ్ గా ప్రకటిస్తారు. షాట్ ఆడే సమయంలో బ్యాటర్ పక్కకు జరిగినా దానిని పెద్దగా ప్రకటించుకోరు. ఈ క్రమంలో వైడ్ విషయంలో బౌలర్లకు అన్యాయం జరుగుతూ వస్తోంది. ఇకపై బంతిని విడుదల చేసే సమయంలో బ్యాటర్ కాలు ఎక్కడ ఉందనే దానిని బట్టి నిర్ణయం తీసుకుంటారు. ఐపీఎల్‌లో ఇప్పటికే ఈ తరహా రూల్ అమలులో ఉంది. తాజాగా దానినే ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా ఉపయోగించనుంది.ఇక కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ విషయంలోనూ మార్పు ఉండనుంది. గతంలోలాగా ఎవర్ని పడితే వారిని కంకషన్ సబ్ స్టిటూట్‌గా చేసే అవకాశం లేదు. ముందే పేర్లను ఇవ్వాల్సి ఉంటుంది. ఇంపాక్ట్ ప్లేయర్ విషయంలో ఎలా అయితే పేర్లు ఇస్తారో.. కంకషన్ సబ్ స్టిట్యూట్‌కు కూడా ఇవ్వాల్సి ఉంది. ఆటలో ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఉన్న ప్లేయర్లలో ఎవరికైనా తలకు గాయమై ఆడలేని స్థితిలో ఉంటే అప్పుడు కంకషన్ సబ్ స్టిట్యూట్ నుంచి రీప్లేస్ చేస్తారు.

# నేడు భారత్ ఇంగ్లాండ్ జట్ల మధ్య రెండో టెస్టు



**● ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరగనున్న మ్యాచ్**

**● నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న ఇరు జట్ల ఆటగాళ్ళు**

భారత్ ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు బుధవారం (జూలై 2న) ఆరంభం కానుంది. ఎడ్జ్ బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఇరు జట్లు కూడా ఈ మ్యాచ్ లో విజయం సాధించాలనే పట్టుదల మీద నెట్స్ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తొలి టెస్టులో విఫలం అయిన శార్దుల్ ఠాకూర్, సాయి సుదర్శన్‌లను పక్కన పెట్టాలనే యోచనలో టీమిండియా మేనేజ్ మెంట్ ఉన్నట్లు తెలుస్తుంది. తొలి టెస్టులో శార్దుల్ ఠాకూర్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి కేవలం 4 పరుగులు చేశాడు. రెండు వికెట్లు మాత్రమే తీశాడు. ఇక సాయి సుదర్శన్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయ్యాడు. రెండో ఇన్నింగ్స్ లో 30 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. అయితే జట్టు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వీరిద్దరిని పక్కన పెట్టాలనే ఉద్దేశంలో టీమిండియా ఉంది. వీరిద్దరి స్థానాల్లో నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్‌లు తుది జట్టులో వచ్చే అవకాశం ఉంది. ఇక తొలి టెస్టు మాదిరే రెండో టెస్టులోనూ బరిలోకి దిగే ప్లేయింగ్ ఎలెవెన్‌ను 48 గంటల ముందుగానే ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. టీమిండియా ఇప్పటి వరకు తుది జట్టును ఒక్కసారి కూడా ముందుగా ప్రకటించలేదు. కానీ, ఇంగ్లండ్ అలా కాదు.. ముందే ప్రకటించింది. ఇక రెండో టెస్టులో జోఫ్రా ఆర్చర్‌కు తుది జట్టులో చోటు కల్పించలేదు. తొలి టెస్టులో బరిలోకి దిగిన జట్టుతోనే బరిలోకి దిగనుంది.తొలి టెస్టులో నెగ్గిన ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో కొనసాగుతుంది. ఈ క్రమంలో రెండో టెస్టులో ఓడినా వారికి పెద్దగా నష్టం జరగదు. దాంతోనే ఇంగ్లండ్ జోఫ్రా ఆర్చర్‌ను పక్కన పెట్టి ఉండొచ్చు. విన్నింగ్ టీమ్‌ను ఎందుకు మార్చడం అనే ఉద్దేశంలో కూడా ఇంగ్లండ్ మేనేజ్ మెంట్ ఉండొచ్చు. ఇక తొలి టెస్టులో ఇంగ్లండ్ తరఫున ఒలీ పోప్, బెన్ డకెట్‌లు సెంచరీలు బాదారు. క్రాలీ, బ్రూక్, రూట్, స్టోక్స్‌లు ఆకట్టుకున్నారు. ఇక బౌలింగ్ లో టంగ్, కార్స్, స్టోక్స్‌లు రాణించారు. ఈ క్రమంలో రెండో టెస్టులో కూడా ఇదే తరహా ప్రదర్శన ఇవ్వాలనే యోచనలో ఇంగ్లండ్ ఉన్నట్లు తెలుస్తుంది.ఇక పిచ్ విషయానికి వస్తే.. నాలుగో ఇన్నింగ్స్ కష్టంగా ఉంటుంది. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ నాలుగు ఇన్నింగ్స్‌ల సగటును చూస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో 310 పరుగులు.. రెండో ఇన్నింగ్స్ లో 280 పరుగులు.. మూడో ఇన్నింగ్స్‌లో 230 నుంచి 250 పరుగులు.. నాలుగో ఇన్నింగ్స్‌లో 170 నుంచి 200 పరుగుల మధ్య ఉంది.

**ఇంగ్లండ్ తుది జట్టు :** జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జెమీ స్మిత్, క్రిస్ వోక్స్, కార్స్, టంగ్, బషీర్టీమిండియా తుది జట్టు (అంచనా) : శుబ్ మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, బుమ్రా/అర్ష్ దీప్ సింగ్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ




# ఇంగ్లాండ్ జట్టులో ఊహించని మార్పులు!

ఆనవాయితీ ప్రకారం మ్యాచ్ కు రెండ్రోజుల ముందుగానే ఇంగ్లాండ్ తమ ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించింది. తొలి టెస్టులో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగుతోంది. అయితే ఇంగ్లాండ్ తాజా నిర్ణయం పలువురిని ఆశ్చర్య పరుస్తోంది. రెండోటెస్టు కోసం ప్రకటించిన స్క్వాడ్ లో ప్రీమియర్ పేసర్ జోఫ్రా ఆర్చర్ పేరును చేర్చడమే దీనికి కారణం. అయితే అందుబాటులో ఉన్న అతడిని రెండో టెస్టులో ఆడించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తను పూర్తి ఫిట్ గా లేడా..? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. నిజానికి తొలి టెస్టులో అంతగా అనుభవం లేని పేసర్లతో బరిలోకి దిగి, భారీగా పరుగులను ఇంగ్లాండ్ సమర్పించుకుంది. తొలి వికెట్ ను తొలి ఇన్నింగ్స్ లో తీయడంలో ఇంగ్లాండ్ పేసర్లు తడబడ్డారు. ఈక్రమంలో తొలి ఇన్నింగ్స్ లో 6 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని కూడా భారత్ కు కోల్పోయింది. బ్యాటర్ల పుణ్యామా అని 371 పరుగుల టార్గెట్ ను ఛేదించడంతో ఆ మ్యాచ్ ను ఇంగ్లాండ్ తన ఖాతాలో వేసుకుంది. ఇక రెండో టెస్టుకి ఆర్చర్ అందుబాటులోకి రావడంతో అతడిని కచ్చితంగా ఆడిస్తారని అంతా, అనుకున్నా, తాజాగా అతడిని బెంచ్ కే పరిమితం చేశారు. గత కొంతకాలంగా ఆర్చర్ పలు గాయాలతో ఇబ్బంది పడుతున్నాడు. తొలుత మోచేతి గాయం, ఆ తర్వాత వెన్ను నొప్పితో చాలా కాలం క్రికెట్ కు దూరమయ్యాడు. చాలాకాలం కిందట అంటే 2021 ఫిబ్రవరిలో తను చివరి సారిగా టెస్టు ఆడాడు. దాదాపు నాలుగేళ్ళుగా తను సుదీర్ఘా ఫార్మాట్ కు దూరంగా ఉంటున్నాడు. అయితే ఇటీవలే కాస్త ఫిట్ నెస్ సంతరించుకుని, కౌంటీల్లో సస్సెక్స్ తరపున ఆడాడు. అందులో ఫర్వాలేదనిపించాడు. మునుపటి వేగం, లైన్ అండ్ లెంగ్త్ తో ఆకట్టుకున్నాడు. దీంతో అతడిని రెండో టెస్టు స్క్వాడ్ లోకి కూడా తీసుకున్నారు. అయితే తుదిజట్టులో మాత్రం చోటు కల్పించలేదు. తొలి టెస్టులో నెగ్గిన జట్టుతోనే బరిలోకి దిగాలని ఇంగ్లాండ్ టీమ్ మేనేజ్మెంట్ భావిస్తుండటంతో ఎలాంటి మార్పులు లేని జట్టుతో ఇంగ్లీష్ జట్టు ఆడుతోందని తెలుస్తోంది. ఇక ఎడ్జ్ బాస్టన్ లో జరిగే ఈ రెండో టెస్టులో ఇరుజట్లు గెలుపే టార్గెట్ గా బరిలోకి దిగుతున్నాయి. 5 టెస్టుల ఈ సిరీస్ లో 1-0తో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్ ఈ మ్యాచ్ లో గెలిచి, సిరీస్ లో మరింత పట్టు సాధించాలని చూస్తోంది. ఇక ఇండియా ఈ మ్యాచ్ లో నెగ్గి, సిరీస్ సమం చేయాలని భావిస్తోంది. **ఇండియాతో రెండోటెస్టుకు ఇంగ్లాండ్ జట్టు:** బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ డకెట్, జాక్ క్రాలీ, ఒల్లీ పోప్, జో రూట్, హేరీ బ్రూక్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, జోష్ టంగ్, బ్రైడెన్ కార్స్, షోయబ్ బషీర్.

# 58 ఏళ్లుగా ఎడ్జ్‌బాస్టన్‌లో గెలవని టీమిండియా

ఇక్కడ ఇప్పటి వరకు 8 టెస్టులు ఆడిన టీమిండియా.. ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఏడు మ్యాచ్‌ల్లో ఓడిన టీమిండియా ఒకే ఒక్క మ్యాచ్ డ్రా చేసుకుంది. అది కూడా 39 ఏళ్ల క్రితం(1986) డ్రా చేసుకుంది. 1967 నుంచి ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్న టీమిండియా ఒక్క విజయం సాధించలేదు. 2022లో చివరిసారిగా ఇక్కడ జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 378 పరుగుల భారీ లక్ష్యాన్ని చేధించింది. ఈ వేదికపై విరాట్ కోహ్లీ , రిషభ్ పంత్‌కు మెరుగైన రికార్డ్ ఉంది.ఎడ్జ్‌బాస్టన్ పిచ్ సాంప్రదాయకంగా పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా తొలి రెండు రోజులు పేస్‌కు సహకరిస్తోంది. వాతావరణం చల్లగా ఉండి, పిచ్‌పై పచ్చ గడ్డి ఉంటే బంతి స్వింగ్ అవుతోంది. మ్యాచ్ సాగుతున్నా కొద్ది పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతోంది. ఆట ఆఖరి రోజుకు చేరితే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్‌కు అనుకూలిస్తోంది. ఇక్క టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ ఎంచుకోవడానికి మొగ్గు చూపుతోంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలో రెండో టెస్ట్‌లో బుమ్రా ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



# రెండో టెస్టులో ఆకాశ్ దీప్‌ను ఆడించండి

**● టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్**



ఇంగ్లండ్ పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా.. మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో టీమిండియా తలపడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా దూరంగా ఉండనున్నాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ సిరీస్‌లో బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడుతాడని టీమిండియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే తెలియజేసింది. ఈ క్రమంలోనే తొలి టెస్ట్ ఆడిన బుమ్రా.. రెండో టెస్ట్‌కు దూరంగా ఉంటాడని వార్తలు వస్తున్నాయి. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే బుమ్రా దూరమైతే అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బదులు.. మహమ్మద్ షమీ తరహా బౌలర్ అయిన ఆకాశ్ దీప్‌ను తీసుకోవాలని టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ సూచించాడు. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్.. పలు కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఒకవేళ బుమ్రా అందుబాటులో లేకపోతే.. అతని స్థానాన్ని ఎవరితో భర్తీ చేస్తారు? నెట్స్‌లో ఆకాశ్ దీప్‌ను చూస్తుంటే అతను రిథమ్‌లోకి వచ్చినట్లు అనిపిస్తుంది. ఆకాశ్ దీప్ బౌలింగ్ చూసినప్పుడల్లా నాకు షమీ గుర్తొస్తాడు. అతను షమీ తరహా బౌలర్. ఆకాశ్ దీప్ స్ట్రైట్ సీమ్ డెలివరీలు ఇంగ్లండ్ బ్యాటర్లను ఇబ్బంది పెడుతాయి. ముఖ్యంగా అతని లేట్ మూవ్‌మెంట్ బాల్స్ ఆడలేరు. ఇంగ్లండ్ బ్యాటర్లు దూకుడుగా ఆడాలనుకున్నప్పుడు ఆకాశ్ దీప్ మరింత ప్రమాదకరంగా మారుతాడు. జస్‌ప్రీత్ బుమ్రా ఆడకపోతే అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌కు బదులు ఆకాశ్‌దీప్‌ను ఆడించాలి'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.ఎడ్జ్‌బాస్టన్ పిచ్ రికార్డ్ కూడా పేస్‌కు అనుకూలంగా ఉండనుంది. తొలి మూడు రోజులు పేసర్లకు సహకరిస్తోంది. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతుంది. ఆఖరి రోజు పిచ్‌పై పగుళ్లు ఏర్పడితే స్పిన్‌కు సహకరిస్తోంది. భారత్ తుది జట్టులో మూడు మార్పులు చేసే అవకాశం ఉంది. పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ స్థానంలో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిని ఆడించనుండగా.. జడేజా స్థానంలో వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగవచ్చు.

# రెండో టెస్టులో అదనపు బౌలర్‌ను తీసుకోండి

**- మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ దాస్ గుప్తా సూచన**

ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా లీడ్స్ లో జరిగిన తొలి టెస్టులో భారత్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. శుభమాన్ గిల్ నూతన కెప్టెన్సీని ఓటమితో ఆరంభించాడు. అయితే రెండో టెస్టులో పలు రకాలా మార్పులు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈక్రమంలో రెండో టెస్టులో టీమ్ కాంబినేషన్ గురించి భారత మాజీ వికెట్ కీపర్ దీప్ దాస్ గుప్తా అసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జట్టులో కనీసం రెండు మార్పులు చేయాలని సూచించాడు. ముఖ్యంగా గత మ్యాచ్ లో విఫలమైన సాయి సుదర్శన్ స్థానంలో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిని ఆడించాలని సూచించాడు. నిజానికి గత మ్యాచ్ లో సాయి నెం.3లో బ్యాటింగ్ చేసి ఘోరంగా విఫలమయ్యాడు. డకౌట్ తోపాటు 30 పరుగులతో ఉస్సూరుమనిపించాడు. దీంతో ఈ మ్యాచ్ లో అతడిని తప్పించి, నెం.3లో కరుణ్ నాయర్ ఆడించాలని సూచించాడు. ఇక ఆరో స్థానంలో నితీశ్ ని ఆడిస్తే బ్యాటింగ్ బలం పెరగడంతోపాటు మరో సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్ దొరుకుతాడాని, తను కొద్ది ఓవర్లు బౌలింగ్ చేయగలడని దాస్ గుప్తా సూచించాడు. ఇక కరుణ్ నాయర్ నెం.3లో బాగా ఆడతాడని, గతంలో మంచి ప్రదర్శన చేయడంతోపాటు ఇటీవల ఇంగ్లాండ్ లోనే జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్ ల్లో తను నెం.3లోనే బ్యాటింగ్ చేసి రాణించిన విషయాన్ని గుర్తు చేశాడు. దేశవాళీల్లోనూ తను టాపార్డర్ లోనే బ్యాటింగ్ చేసి, టన్నుల కొద్ది పరుగులు సాధించాడు. ఇక బర్మింగ్ హామ్ లో జరిగే రెండో టెస్టులో కుల్దీప్ యాదవ్ ను ఆడించాలని సూచించాడు. తను నెం.8లో బ్యాటింగ్ చేయగల సత్తా ఉన్నవాడని తెలిపాడు.ఇక ట్రెడిషనల్ గా బర్మింగ్ హామ్ వికెట్ బ్యాటింగ్ కు అనుకూలిస్తుందని, ఈ క్రమంలో నెం.8లో కుల్దీప్ ను ఆడించొచ్చని తెలిపాడు. తొలి ఐదుగురు నికార్సయిన బ్యాటర్లు కావడంతోపాటు పిచ్ కూడా బ్యాటింగ్ కు అనుకూలించడంతో కుల్దీప్ ను నెం.8లో ఆడించొచ్చని పేర్కొన్నాడు. కుల్దీప్ ను ఆడించినట్లయితే రవీంద్ర జడేజాను పక్కన పెట్టే అవకాశాలున్నాయి.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' సెట్‌లో చిరంజీవి సందడి



ఏపీ డిప్యూటీ సీఎంగా రాజకీయాల్లో బిజీగా ఉంటూనే, మరోవైపు సినిమాలను పూర్తి చేసే పనిలో నిమగ్నమయ్యారు పవన్ కల్యాణ్. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా సెట్‌కు మెగాస్టార్ చిరంజీవి నిన్న ఆకస్మికంగా విచ్చేసి సందడి చేశారు. తమ్ముడు పవన్ నటనను, చిత్రీకరణ జరుగుతున్న తీరును ఆయన దగ్గరుండి ఆసక్తిగా వీక్షించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హరీశ్ శంకర్, పవన్ కల్యాణ్‌పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్న సమయంలో చిరంజీవి సెట్‌లో అడుగుపెట్టారు. పవన్ పక్కనే కూర్చుని, మానిటర్‌లో షాట్‌ను చూస్తున్న చిరంజీవి ఫొటో ఒకటి బయటకు వచ్చి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాలా రోజుల తర్వాత అన్నదమ్ములు ఇద్దరూ ఇలా ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో మెగా అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో పవన్ నిజ జీవితంలో చేసిన ఓ సంచలన సన్నివేశాన్ని దర్శకుడు హరీశ్ శంకర్ రీక్రియేట్ చేస్తున్నట్టు సమాచారం. గతంలో ఓ సందర్భంలో పవన్ కారు టాప్‌పై కూర్చుని ప్రయాణించిన వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే సీన్‌ను సినిమాలో పెట్టాలని దర్శకుడు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సీన్ కనుక సినిమాలో ఉంటే థియేటర్లలో అభిమానులతో ఈలలు పడటం ఖాయమని అంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# తీవ్ర ఆర్థిక సమస్యలతో ఉన్న సినీ నటి పాకీజాకు పవన్ కల్యాణ్ అండ



ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో తన నటనతో గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సీనియర్ నటి వాసుకి (పాకీజా)కి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. ఆమె దీనస్థితి గురించి తెలుసుకుని చలించిపోయిన ఆయన, తక్షణ సాయంగా రూ. 2 లక్షలు అందజేశారు. ఈరోజు అమరావతిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. పవన్ కల్యాణ్ తరఫున ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కలిసి నటి వాసుకికి రూ. 2 లక్షల చెక్కును అందించారు. ఇటీవల వాసుకి తన ఆర్థిక, అనారోగ్య సమస్యలను వివరిస్తూ, సాయం చేయాలని కోరుతూ విడుదల చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వీడియోలు పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా నటి వాసుకి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనకు అండగా నిలిచిన పవన్ కల్యాణ్‌కు ఆమె కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు. "చిన్నవాడైనా పవన్ కల్యాణ్ ఎదురుగా ఉంటే ఆయన కాళ్లు మొక్కుతాను. నా కష్టాన్ని అర్థం చేసుకుని ఆదుకున్నారు. ఆయన కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటాను" అని ఆమె పేర్కొన్నారు. 1990వ దశకంలో పలు తెలుగు చిత్రాల్లో నటించిన వాసుకి, 'అసెంబ్లీ రౌడీ' సినిమాలో పోషించిన 'పాకీజా' పాత్రతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినా, కాలక్రమేణా అవకాశాలు తగ్గిపోయి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జనసేన అధినేత ఆమెకు అండగా నిలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకట్టుకుంటున్న 'తమ్ముడు' రిలీజ్ ట్రైలర్




యంగ్ హీరో నితిన్ నటిస్తున్న కొత్త చిత్రం 'తమ్ముడు'. 'వకీల్ సాబ్' ఫేమ్ శ్రీరామ్ వేణు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. జులై 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ తాజాగా సినిమా రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ ఆసక్తికరంగా ఉండి, అందరి దృష్టిని ఆకర్షిస్తూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ట్రైలర్‌ను చూస్తే, ఈ సినిమా కథ మొత్తం అక్కా తమ్ముళ్ల మధ్య ఉండే బలమైన అనుబంధం చుట్టూ తిరుగుతుందని స్పష్టమవుతోంది. తన సోదరి చేత ఆప్యాయంగా 'తమ్ముడు' అని పిలిపించుకోవాలని ఆరాటపడే యువకుడి పాత్రలో నితిన్ కనిపించారు. ఆ ఒక్క పిలుపు కోసం ఎంతటి సాహసానికైనా సిద్ధపడే పాత్రలో ఆయన నటన ఆకట్టుకునేలా ఉంది. భావోద్వేగభరితమైన సన్నివేశాలతో పాటు, యాక్షన్ అంశాలు కూడా సినిమాలో ఉన్నట్లు ట్రైలర్‌లో చూపించారు. ఈ చిత్రంలో నితిన్‌కు జోడీగా 'కాంతార' ఫేమ్ సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ నటిస్తున్నారు. చాలా కాలం తర్వాత సీనియర్ నటి లయ ఈ సినిమాతో రీఎంట్రీ ఇస్తూ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు.



# సంగీతమే ప్రధానంగా ప్రేమకథ

వరలక్ష్మీ పప్పుల సమర్పణలో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లు గా నటించారు. సంగీతమే ప్రధానంగా సాగే ఈ ప్రేమకథలో వచ్చే సన్నివేశాలు చాలా ఆసక్తికరం గా, నెక్స్ ఏం జరుగుతుందో అనే సస్పెన్స్‌తో దర్శకుడు భాను ఈ సినిమాను రూపొందించారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు భీమ్స్, దర్శకులు అశోక్.జి, అనుదీప్ కె.వి, భాను బోగవరుపు, కాసర్ల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐబిఎమ్ మెగా మ్యూజిక్ ఆడియో కంపెనీ ను లాంచ్ చేయడం విశేషం. ఈ సందర్భంగా నిర్మాత కనకదుర్గారావు పప్పుల మాట్లాడుతూ "అన్ని ప్రేమకథల్లోనూ ప్రేమ ఉంటుంది, కానీ ఈ ప్రేమకథలో ఆకాశమంత ప్రేమ అనంతమైన ప్రేమ ఉంటుంది. ప్రేలో ఇదివరకు ఎవ్వరూ టచ్ చెయ్యని ఒక డిఫరెంట్ పాయింట్ తో ప్రేమిస్తున్నా సినిమాను తెరకెక్కించారు దర్శకుడు భా ను"అని అన్నారు. దర్శకుడు భాను మాట్లాడుతూ "ఎన్నో చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించిన సాత్విక్ వర్మ ప్రేమిస్తున్నా సినిమాతో హీరోగా లాంచ్ అవుతున్నారు. అలాగే తెలుగమ్మాయి ప్రీతి నేహా హీరోయిన్ గా పరిచయం అవుతోంది. ఇద్దరూ పోటీపడి బాగా నటించారు"అని తెలిపారు.

# యంగ్ హీరో కోసం విదేశీ స్టంట్ మాస్టర్లు!

యంగ్ హీరో తేజ సజ్జా కథాయాకుడిగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో భారీ పీరియాడిక్ చిత్రం 'మిరాయ్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో అంచనాలు భారీగా ఏర్ప డ్డాయి. %-%హనుమాన్%-% తర్వాత తేజ పాన్ ఇండియాలో మరో బ్లాసర్ట్ కొడతాడనే అంచనాలు రెట్టింపు అవుతు న్నాయి. చెడు కారణంగా మంచి తనానికి ముప్పు వాటిల్లినప్పుడు దారి చూపించే ఓ ఆయుధం పుడుతుంది. యుగాల క్రితం అవరించిన ఓ ఆ ఆయుధమే మిరాయ్ కాన్సెప్ట్ గా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో జరుగుతోంది. తేజ సజ్జాపై కీలకమైన యాక్షణ్ సన్నివేశాలను చిత్రీక రిస్తున్నారు. దీనిలో బాగంగా టాలీవుడ్-హాలీవుడ్ స్టంట్ మాస్టర్లు కలిసి పనిచేస్తున్నారు. నభాకాంత్, రాబిన్ సుబ్బుతో పాటు విదేశీ స్టంట్ మాస్టర్ల ఆధ్యర్యంలో ఈ భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇందులో కొన్ని సాహసోపేతమన సన్నివేశాల విషయంలోనే తేజ ఎక్కడా వెనక్కి తగ్గకుండా పాల్గొంటు న్నాడు. ఈ ఫైట్ సీన్ కోసం స్టంట్ మాస్టర్ల ఆధ్వర్యంలో కొంత ముందస్తు శిక్షణ కూడా తీసుకున్నాడుట. ట్రైనింగ్ అనంతరమే ఆ సన్నివేశాలు పూర్తి చేస్తున్నాడు. బాడీ లుక్ పరంగానూ తేజ మార్పులు తీసుకొ చ్చాడు. మునుపటి చిత్రం కంటే కాస్త బరువు పెరిగి మళ్లీ స్లిమ్ లుక్ లోకి మారాడు. తేజకు విలన్ గా మంచు మనోజ్ నటిస్తున్నాడు. సినిమాలో ఈ పాత్ర కూడా చాలా బలంగా ఉంటుందని ప్రచార చిత్రాలతో అర్ధమవుతుంది. ప్రతి నాయకుడి ఆహార్యంలో మనోజ్ పర్ఫెక్ట్ గా సెట్ అయ్యాడు. హీరో ను మంచిని ఎలివేషన్ మిరాయ్ రూపంలో మనోజ్ కు



# జూలై 3న రామాయణం డి-డే



రణబీర్ కపూర్ -సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న %-%రామాయణం-1%-% 2025-26 మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఒకటి. నితీష్ తివారీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కొంతకాలంగా నితీష్ బృందం ప్రచార కార్యక్రమాల పరంగా స్థబ్ధుగా ఉండటంతో అభిమానుల్లో నీరసం అలుముకుంది. అయితే తాజా సమాచారం మేరకు %-%రామాయణం%-% అధికారిక టైటిల్, లోగోని జూలై 3న డిజిటల్‌గా ఆవిష్కరిస్తారని తెలిసింది. పింక్‌విల్లా వివరాల ప్రకారం.. రామాయణం లోగో లాంచ్ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కి అధికారిక ప్రకటనగా భావించవచ్చు. ఇప్పటికే తారాగణం సహా ఇతర వివరాలు వెల్లడయ్యాయి. టైటిల్ టీజర్ రాకతో ప్రాజెక్ట్ విజువల్ గ్రాండియారిటీపై మరింత స్పష్టత వస్తుంది. టీజర్ ఇప్పటికే సిద్ధమైందని తెలుస్తోంది. దాదాపు మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ టీజర్, నితీష్ తివారీ రూపొందించిన గ్రాండ్ పౌరాణిక విశ్వంలోకి స్నీక్ పీక్ గా భావించాలి. అయితే ఈ సినిమా ఇంకా థియేటర్లలోకి రావడానికి ఏడాదిన్నర సమయం మాత్రమే ఉన్నందున, నిర్మాతలు విడుదలను వాయిదా వేస్తున్నారు. ఈ సినిమాను రెండు భాగాలుగా చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. మొదటి భాగం 2026 దీపావళికి , రెండవ భాగం 2027 దీపావళికి విడుదలవుతాయి. భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని నేటి అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుంటూ తెరపై అద్భుతంగా ఆవిష్కరించే ప్రయత్నమిదని అంతా భావిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే, రావణుడిగా యష్, హనుమంతుడిగా సన్నీడియోల్ నటించారు.




# 'థాంక్యూ డియర్' టీజర్ విడుదల

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్ కుమార్ రచన, దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రల్లో నటించారు. కాగా సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ రియల్ స్టార్ శ్రీహరి కుటుంబం నుండి వచ్చిన ధనుష్ రఘుముద్రి హీరోగా, హెబ్బా పటేల్, రేఖా నిరోషా హీరోయిన్లుగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. హీరో ధనుష్ రఘుమూర్తి మాట్లాడుతూ డైనమిక్ డైరెక్టర్ వివి వినాయక్ మా సినిమా టీజర్‌ను లాంచ్ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.